సంక్షేమ సారథిని ఆశీర్వదించండి

- హోం మంత్రి తానేటి వనిత
- డివిజన్ వ్యాప్తంగా ఉద్యమంలా
- 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు

కొవ్వూరు: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకూ మేలు చేకూరాలంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి అధికారంలోకి తెచ్చుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత అన్నారు. 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' అనే కార్యక్రమం కొవ్వూరు డివిజన్ వ్యాప్తంగా ఓ ఉద్యమంలా సాగుతోంది. కొవ్వూరు మండలం, దొమ్మేరు సచివాలయం -2లో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. దొమ్మేరు సావరం సచివాలయం–2 పరిధిలోని ప్రజలకు డీబీటీ, నాన్ డీబీటీ పద్ధతిలో సంక్షేమ పథకాల ద్వారా రూ.27,82,68,000 మేర లబ్ధి చేకూర్చామన్నారు. ఈ సచివాలయం పరిధిలో అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించే బోర్డును మంత్రి ఆవిష్కరించారు. సర్పంచ్ తానేటి కుమారి, నాయకులు ముదునూరి నాగరాజు, బొల్లిన సతీష్, సొసైటీ అధ్యక్షుడు ముదునూరి సూర్యనారాయణరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ బండి పట్టాభి రామారావు, పార్టీ మాజీ మండల కన్వీనర్ ముళ్లపూడి కాశీవిశ్వనాథ్, మండల శాఖ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ పాల్గొన్నారు.

కొవ్వూరు క్రిస్టియన్ పేటలో..

రాష్ట్ర చరిత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసినన్ని సంక్షేమ పథకాలను ఇప్పటి వరకూ ఏ ముఖ్యమంత్రీ అమలు చేయలేదని మునిసిపల్ చైర్ పర్సన్ బావన రత్నకుమారి అన్నారు. కొవ్వూరు క్రిస్టియన్ పేట, రెండో సచివాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం ప్రారంభోత్సవ సభలో ఆమె మాట్లాడారు. ముందుగా వైఎస్సార్ సీపీ జెండాను ఎగుర వేశారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆ ప్రాంతంలో ప్రజలకు చేకూరిన లబ్ధి వివరాలను తెలిపే బోర్డును సచివాలయంలో ప్రారంభించారు. అక్కడ నిర్వహించిన సమావేశంలో చైర్‌పర్సన్ రత్నకుమారి, మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, వైస్ చైర్ పర్సన్ మన్నె పద్మ ప్రసంగించారు. తర్వాత పార్టీ శ్రేణులతో కలసి వారు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు ప్రజలకు హామీలు ఇచ్చి ఏవిధంగా మోసగించారో, , జగనన్న ఇచ్చిన హామీలు ఏవిధంగా అమలు చేశారో తెలియజేసే కరపత్రాలతో ప్రజలను ప్రశ్నలు అడిగి వివరాలు నమోదు చేశారు. పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు రుత్తల భాస్కరరావు, జేఏసీ చైర్మన్ నగ్గలపాటి శ్రీనివాస్, నాయకులు బావన బెన్నీ, కంఠమణి రమేష్, వరిగేటి సుధాకర్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

పెరవలి: ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక ఈ నాలుగున్నరేళ్లలో సంక్షేమాన్ని, అభివృద్ధిని రెండు కళ్లలా భావించి పాలన సాగించారని నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు అన్నారు. అందుకే మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. మండలంలోని ఖండవల్లి సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాల ద్వారా ఈ గ్రామ ప్రజలకు రూ.64.79 కోట్లు, ఈ గ్రామాభివృద్ధి పనులకు రూ.30.52 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. అనంతరం గ్రామంలో పార్టీ శ్రేణులతో కలసి ప్రదర్శన నిర్వహించారు. ఎంపీపీ కార్నెళ్ల ప్రసాద్, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు వీరమళ్ల సత్యనారాయణ, జేసీఎస్ మండల కన్వీనర్ రామగుడుల సూర్యనారాయణ, బొకే వెంకటేశ్వర్లు, పల్లేటి రవి, సూరిబాబు పాల్గొన్నారు.

నిడదవోలు రూరల్: కోరుమామిడి–1 సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ గ్రామంలో రూ.30.14 కోట్ల సంక్షేమ పథకాలు, రూ.9.60 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు తెలిపే సమాచార బోర్డులను వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు, ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు సచివాలయం వద్ద ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ స్థూపం వద్ద పార్టీ జెండాను అయినీడి పల్లారావు, వెలగన పోలయ్య ఎగురవేశారు. అనంతరం గ్రామంలోని తటస్థ ఓటర్లతో మాట్లాడి రాష్ట్రానికి సీఎం జగన్ చేసిన మంచి పనులు వివరించారు. నాలుగున్నరేళ్లుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై లబ్ధిదారుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. కార్యకర్తలతో కలిసి పార్టీ నాయకుల ఇళ్ల వద్ద వైఎస్సార్ సీపీ జెండాలను ఎగురవేశారు. పార్టీ ముఖ్య నాయకులు కలిసి సహపంక్తి భోజనం అనంతరం పల్లె నిద్ర చేశారు. సర్పంచ్ అంబటి గోపమ్మ, వైస్ ఎంపీపీ కానుబోయిన ప్రభావతి, ఎంపీటీసీ సభ్యురాలు వరిగేటి సౌజన్య, సొసైటీ అధ్యక్షుడు వింతా గంగాధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: పసలపూడి సచివాలయం వద్ద సర్పంచ్ కట్టా లక్ష్మి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కర రామయ్య మాట్లాడుతూ జగన్ అధికారం చేపట్టాక ఈ గ్రామ సచివాలయ పరిధిలో అభివృద్ధి పనులకు రూ.4.68 కోట్లు, సంక్షేమ పథకాలకు రూ.16 కోట్లు ఖర్చు చేశారన్నారు. అనంతరం గ్రామస్తుల సమక్షంలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. నాయకులు ఆ గ్రామంలో పల్లె నిద్ర చేశారు. జేసీఎస్ మండల కన్వీనర్ కఠారి సిద్ధార్థరాజు, ఎంపీటీసీ కట్టా విజయలక్ష్మి, సూర్యారావుపాలెం, సొసైటీ అధ్యక్షుడు చామర్తి తమ్మిరాజు, షేక్ షాజహాన్ పాల్గొన్నారు.

చాగల్లు: చాగల్లు–5 సచివాలయ పరిధిలోని మీనానగరంలో ఎంపీపీ మట్టా వీరాస్వామి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సచివాలయం వద్ద ప్రజలకు అందించిన సంక్షేమ వివరాలతో కూడిన సమాచార బోర్డును ఆవిష్కరించారు. మెయిన్ రోడ్ వద్ద వైఎస్సార్ సీపీ జెండాను ఎగుర వేశారు. వై ఏపీ నీడ్స్ బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. పార్టీ నాయకుల ఇళ్ల వద్ద జెండాలను ఎగురవేసి పల్లె నిద్ర చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జుజ్జవరపు రామచంద్రరావు, పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య, మండల గౌరవాధ్యక్ష, అధ్యక్షుడు జుట్టా ఏడుకొండలు, చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, జేసీఎస్ మండల కన్వీనర్ ఊబా దుర్గారావు, సర్పంచ్ ఉన్నమట్ల మనశాంతి, ఉప సర్పంచ్ మేకా రాజు పాల్గొన్నారు.

తాళ్లపూడి: మండలంలోని పెద్దేవం, బల్లిపాడు గ్రామాల్లో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. సంక్షేమ పథకాలు తెలియజేసే బోర్డును ఆవిష్కరించారు. పార్టీ అభిమానుల ఇంటిపై కూడా జెండాలను కట్టారు. రచ్చబండ నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్ పర్సన్ పోశిన శ్రీలేఖ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, సర్పంచులు తిగిరిపల్లి వెంకటరావు, ఎల్లిన శివరామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు ముప్పిడి దమయంతి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దేవరపల్లి: దేవరపల్లి సచివాలయం–3 వద్ద ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ఎంపీపీ కేవీకే దుర్గారావు ప్రారంభించారు. గ్రామ సచివాలయం పరిధిలో అమలైన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించే డిస్‌ప్లే బోర్డును ఎంపీపీ దుర్గారావు, ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు ఆవిష్కరించారు. టీడీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి, వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి మధ్య గల వ్యత్యాసాన్ని గృహ సారథులు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కడిమి వీరకుమారి, పామాయిల్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ నరహరిశెట్టి రాజేంద్రబాబు, పార్టీ మండల కన్వీనర్ కూచిపూడి సతీష్, నియోజకవర్గ అధికార ప్రతినిధి గడా జగదీష్, మండల సచివాలయాల కన్వీనర్ కుసులూరి వెంకట సతీష్, వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు, ఆచంట అనసూయ, మాధవరపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం దేవరపల్లి మూడు బొమ్మల సెంటర్లో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యకర్తలకు పార్టీ జెండాలు, సామగ్రిని అందజేశారు.



కొవ్వూరులో ప్రజాభిప్రాయాలు సేకరిస్తున్న మునిసిపల్ చైర్ పర్సన్ బావన రత్నకుమారి



ఖండవల్లి సమావేశంలో మాట్లాడుతున్న నిడదవోలు ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు



దొమ్మేరు సచివాలయం-2లో పథకాల లబ్ధి వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న మంత్రి వనిత



ఘంటావారిగూడెంలో మహిళలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు



మీనానగరంలో వై ఏపీ నీడ్స్ జగన్ బుక్‌లెట్‌లు ప్రదర్శిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పెద్దేవంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపీపీ, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ తదితరులు



దేవరపల్లిలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ దుర్గారావు

అన్ని వర్గాలకు సంక్షేమం.. ప్రతి గ్రామంలో అభివృద్ధి

నల్లజర్ల: అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన, ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. ఘంటావారిగూడెంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ నూతలపాటి సుభాషిణి, ఎంపీటీసీ సభ్యురాలు యలమర్తి సూర్యకుమారి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు. గ్రామంలో రూ.24.15 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కారుమంచి రమేష్, నాయకులు బంక అప్పారావు, ముప్పిడి వెంకటరత్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐదెకరాల విస్తీర్ణంలో 185 మంది పేదలకు ఇళ్ల పట్టాలుగా ఎమ్మెల్యే అందజేసారు. తహసీల్దార్ కిశోర్‌కుమార్, ఈఓపీఆర్డీ సింహాద్రి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఘంటావారిగూడెం సెంటర్‌లో వైఎస్సార్ సీపీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.వైనీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమం తర్వాత ఇమ్మణ్ణి సత్తిపండు ఇంటివద్ద స్థానిక సమస్యలపై నాయకులతో ఎమ్మెల్యే చర్చించారు. అనంతరం అక్కడే ఎమ్మెల్యే వెంకట్రావు పల్లె నిద్ర చేశారు. ఆయనతో పాటు పలువురు నాయకులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

క్లుప్తంగా

హైస్కూల్‌ను సందర్శించిన టెస్ట్ బుక్స్ డైరెక్టర్



సెమిస్టర్-2 పాఠ్యాంశాల బోధనపై ఆరా తీస్తున్న టెస్ట్ బుక్స్ డైరెక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి

కొవ్వూరు: స్థానిక బాలికల ఉన్నత పాఠశాలను ఏపీ స్టేట్ టెస్ట్ బుక్స్ డైరెక్టర్ కె.రవీంద్రనాథ్‌రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ నెల నుంచి ప్రారంభించే సెమిస్టర్ -2 సిలబస్ ప్రకారం ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను బోధిస్తున్నారా?, విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు అందాయా? లేదా అన్న విషయాలను ఆయన ఆరా తీశారు. ట్యాబ్‌ల సాయంతో బైజూస్ యాప్ ద్వారా పాఠ్యాంశాలు ఏవిధంగా నేర్చుకుంటున్నారో తొమ్మిదో తరగతి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు టెస్ట్ బుక్స్, వర్క్ బుక్స్ కరెక్షన్‌లు చేస్తున్నారా? లేదా? అన్న విషయాలు అడిగి తెలుసుకున్నారు. తరగతిలో బోధనా విధానం గురించి రవీంద్రనాథ్‌రెడ్డి విద్యార్థులను వాకబు చేశారు. ప్రధానోపాధ్యాయుడు టీఎస్ రామానుజం, ఎంఈవో-2 కె.రామకిషోర్, చాగల్లు ఎంఈవో -2 సీహెచ్ సుధాకర్, సీఆర్పీలు పాల్గొన్నారు.

400 మంది విద్యార్థులకు దంత పరీక్షలు

దేవరపల్లి: స్థానిక బీహెచ్ఎస్సార్ వీఎల్ఎం డిగ్రీ, పీజీ కళాశాల వద్ద శుక్రవారం మెగా దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆ కళాశాల కరస్పాండెంట్ డి.సువర్ణరాజు ప్రారంభించారు. రాజానగరం లెనోరా ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ డాక్టర్ బి.రాజశేఖర్, కొవ్వూరు జాయ్ డెంటల్ కేర్ ఆసుపత్రులకు చెందిన 20 మంది జూనియర్ డాక్టర్లు 400 మంది విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల చైర్ పర్సన్ డి.మేరీకమల, ఏఓ ఆనంద్ ప్రసాద్, ప్రిన్సిపాల్ బీడీఎస్ కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.విక్రమ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం

కొవ్వూరు: వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్ల సమీక్షా సమావేశాన్ని శనివారం ఉదయం పది గంటలకు పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించనున్నారు.రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, బూత్ ఇన్‌చార్జ్‌లు హాజరు కావాలని కోరారు.

కారును ఢీకొట్టిన లారీ

కొవ్వూరు: పట్టణంలోని గామన్ ఇండియా టోల్ ప్లాజా వద్ద శుక్రవారం స్వల్ప ప్రమాదం సంభవించింది. ముందు వెళుతున్న లారీకి డ్రైవర్ షడన్ బ్రేక్ వేసి రివర్స్ చేశాడు. ఈ క్రమంలో వెనుకనే వస్తున్న కారు ముందు భాగాన్ని లారీ ఢీకొట్టడంతో కారు పాక్షికంగా దెబ్బతింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు. దీనిపై చాగల్లు మండలం మల్లవరం గ్రామానికి చెందిన యామిని సిరివెన్నెల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పట్టణ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సీహెచ్ బాబు తెలిపారు.

ఇంటింటికీ ఉచిత తాగునీటి సరఫరా లక్ష్యం



కె.సావరంలో తాగునీటి కుళాయిలు, పైపులైన్ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

ఉండ్రాజవరం: ఇంటింటికీ సురక్షిత తాగునీరు అందించాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని నిడదవోలు ఎమ్మెల్యే జి. శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మండలంలోని కె.సావరంలో రూ.95 లక్షలు, పాలంగిలో రూ.2.34 కోట్ల వ్యయంతో నిర్మించే ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు, తాగు నీటి కుళాయిలు, పైపులైన్ల పనులకు ఎమ్మెల్యే శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంటింటికీ ఉచితంగా పైపులైన్ల ద్వారా తాగునీటిని అందిస్తామన్నారు. గ్రామాల్లో మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కుళాయిలు, పైపులైన్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి, సొసైటీ అధ్యక్షుడు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, సర్పంచ్ బొక్క శ్రీనివాసు, వర్రే బాబీ, మీసాల సురేష్, బస్వా రామన్నరావు, మేడిద సోమసుందరం, పాలాటి శరత్ బాబు, మేళం చిరంజీవి, దొడ్డా సూర్యనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేనలను వీడి వైఎస్సార్ సీపీలోకి..



ఎమ్మెల్యే తలారి వెంకట్రావు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ, జనసేన కార్యకర్తలు

నల్లజర్ల: రాష్ట్రంలో పేదల నిర్మూలనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండలంలోని ఘంటావారిగూడెం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు మొట్రు శ్రీను, పెనుమాక శ్రీను, పెనుమాక దేతులు, జనసేనకు చెందిన కోడెల్లి బోసు ఆ పార్టీలను వీడిలో శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరారు. పల్లె నిద్ర కార్యక్రమంలో ఉన్న గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు సమక్షంలో వారు వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఎంపీటీసీ సభ్యుడు యలమర్తి సూర్యకుమారి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గగ్గర శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ కారుమంచి రమేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చేసిందే చెబుతూ.. ప్రజల ముందుకు..

- హోం మంత్రి తానేటి వనిత
- దొమ్మేరు, పాలంగి గ్రామాల్లో గడప గడపకూ..

కొవ్వూరు: ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత విజ్ఞప్తి చేశారు. దొమ్మేరు–2 సచివాలయం పరిధిలోని దొమ్మేరు గ్రామంలో శుక్రవారం రాత్రి ఆమె గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలసి మంత్రి వనిత ఇంటింటికీ వెళ్లి జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏయే కుటుంబానికి ఎంత మేర లబ్ధి చేకూరిందో వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జెడ్పీ వైస్ చైర్ పర్సన్ పోశిన శ్రీలేఖ, కొవ్వూరు ఎంపీపీ కాకర్ల నారాయడు, సొసైటీ మాజీ అధ్యక్షుడు ముదునూరి నాగరాజు, సొసైటీ అధ్యక్షుడు ముదునూరి సూర్యనారాయణరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ బండి పట్టాభి రామారావు, స్థానిక నాయకులు బొల్లిన సతీష్, కొమ్మన మణిబాబు, సర్పంచ్ తానేటి కుమారి, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, దేగపాటి సురేష్, ముళ్లపూడి కాశీ విశ్వనాథ్, ఉప్పలూరి సూరిబాబు, వరిగేటి సుధాకర్ పాల్గొన్నారు.

ప్రతి హామీని నెరవేరుస్తున్నాం

ఉండ్రాజవరం: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని, గత నాలుగున్నరేళ్ల పాలనలో 98 శాతానికి పైగా హామీలను నెరవేర్చామని ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు అన్నారు. మండలంలోని పాలంగి గ్రామంలో శుక్రవారం సాయంత్రం నాలుగో రోజు ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలసి ఇంటింటికీ వెళ్లి జగన్ పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ లబ్ధిని వివరించి, బుక్‌లెట్‌లు పంపిణీ చేశారు. గ్రామంలో రోడ్లు, డ్రైన్ల సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి, పాలంగి సొసైటి అధ్యక్షుడు నాగిరెడ్డి వెంకటేశ్వర రావు, సర్పంచ్ బొక్క శ్రీనివాసు, ఏఎంసీ వైస్ చైర్మన్ వెలిచేటి జానకిరామయ్య, బొక్క శివకుమార్, పాలాటి శరత్‌బాబు, బస్వా ఏసుబాబు, దొడ్డా సూర్యానారాయణ, యర్లగడ్డ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



కొవ్వూరు మండలం దొమ్మేరులో వృద్ధురాలితో మాట్లాడుతున్న హోం మంత్రి తానేటి వనిత



పాలంగిలో ఓ వ్యక్తికి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

గంగోలులో ఎమ్మెల్యే తలారి పల్లె నిద్ర



గంగోలు గ్రామంలో పల్లె నిద్ర అనంతరం బైక్‌పై గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

గోపాలపురం: వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని గంగోలు పంచాయతీ పరిధిలోని హుకుంపేట గ్రామంలో గురువారం రాత్రి ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పల్లె నిద్ర చేశారు. శుక్రవారం ఉదయ ఆయన ఆ గ్రామంలో మోటార్ సైకిల్‌పై తిరుగుతూ గ్రామ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రాజంపాలెం నుంచి నరసన్నపాలెం వెళ్లే రోడ్డుకు ఎమ్మెల్యే వెంకట్రావు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఎస్‌కే వల్లీ, మండల కన్వీనర్ పోతిరెడ్డి నాగరాజు పాల్గొన్నారు.

యూటీఎఫ్ పోరాటాలతో టీచర్లకు మేలు

పెరవలి: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) సాగించిన ఉద్యమాలు, పోరాటాల ఫలితంగానే ఉపాధ్యాయులకు హక్కులు, ప్రయోజనాలు చేకూరాయని ఆ సంస్థ జిల్లా కార్యదర్శి వి.వెంకటరమణ అన్నారు. యూటీఎఫ్ విస్తృత స్థాయి సమావేశాన్ని పెరవలి లో శుక్రవారం డీవీఎస్ తారా కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ జీపీఎస్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ పెరవలి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వి. సూర్య భాస్కరరెడ్డి, ఉపాధ్యక్షురాలిలా ఎ. విజయ, కార్యదర్శిగా వీఎస్‌వీ సత్యనారాయణ, కోశాధికారిగా కె.మహేశ్వరరావు, గౌరవాధ్యక్షులుగా ఎం. శేఖర్ బాబు, మరో మంది 10 సభ్యులుగా ఎన్నికయ్యారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మేలు

గోపాలపురం: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల వల్ల పేదలకు ఎంతో మేలు చేకూరుతోందని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని రాజంపాలెం సచివాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. హుకుంపేట పీహెచ్‌సీ వైద్యులు 150 మందికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. ఉచిత మందులు పంపిణీ చేశారు.